# నిరుపయోగంగా హుజురాబాద్ రైతు బజార్

రోడ్ లపైనే విక్రయాలు
40 డిగ్రీల ఎండలో రైతులు
చోద్యం చూస్తున్న అధికారులు
తై బజార్ చిట్టి వస్తే చాలా ?
పాత మార్కెట్ ను
పునరుద్ధరించండి







జనతా న్యూస్ హుజురాబాద్ (కోరం సుధాకర్ రెడ్డి ): హుజురాబాద్ పట్టణంలోని రైతు బజార్ నిర్మాణం కాంట్రాక్టర్‌లకు వరంగా పట్టణ ప్రజలకు శాపంగా మారింది. 2020 సంవత్సరం లో దాదాపు 1 కోటి 50 లక్షలు వెచ్చించి కూరగాయల మార్కెట్ భవనం , మార్బుల్ బండలతో, మంచి నీటి సౌకర్యం , మరుగు దొడ్లు, ఎలక్ట్రిసిటీ , ఫ్యాన్లు అన్ని సమకూర్చి నిర్మాణం పూర్తి చేసి అప్పటి మంత్రి వర్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు అందులో కూరగాయల అమ్మకాలు జరిగేలా పురపాలక సంఘం ఎలాంటి చర్యలు చేపట్టలేదు, పైగా రోడ్లపై అమ్మకాలు చేసే దళారులను కూడా అరికట్టనే లేదు, ఎవరి ఇష్టా రీతిన వారిని గాలికి వదిలేశారు. పేరుకు మాత్రం రైతులకు మేలు చేస్తున్నట్టుమార్కెట్ నిర్మాణ కాంట్రాక్టులు బడాబాబులకు అప్పగిస్తూ నిర్వహణ చేసే సత్తా లేక పురపాలక సంఘం నీరుగారి పోయింది . దీంతో పట్టణ ప్రజలు జమ్మికుంట వైపు వెళ్లే ప్రధాన రహదారి ట్రాఫిక్ ని దాటుతూ మెయిన్ రోడ్ కూరగాయల కొనిగొల్లతో ఇబ్బందులకు గురౌతున్నారు.

రోడ్లపైనే విక్రయాలు నూతన మార్కెట్ నిర్వహణ సరిగా లేకపోవడంతో కూరగాయల రైతులు రోడ్ల పై విక్రయాలు జరుపుచున్నారు. జమ్మికుంట రోడ్ మసీద్‌ను ఆనుకుని మున్సిపల్ ఆఫీస్, కాంగ్రెస్ పార్టీ ఆఫీస్, ఎల్ ఐ సి ఆఫీస్ వరకు కూరగాయల అమ్మకాలు రోడ్ లపైనే జరుపుచున్నారు. దాంతో ఆ రోడ్‌లపై ప్రయాణించే వాహనాల వారికీ ట్రాఫిక్ జాం అవుతుంది . పార్కింగ్ స్థలం లేక జనం ఇబ్బందులు పడుచున్నారు , జమ్మికుంట రోడ్ ప్రధాన రహదారి పై ట్రాఫిక్ జాం సమస్య , ఆక్సిడెంట్ లకు కారణం అవుతుంది. ఇక గురువారం సంత రోజు పండ్ల వ్యాపారాలు ప్రధాన రహదారి స్థలాన్ని ఆక్రమించి అమ్మకాలు జరుపుచున్నారు.

### 40 డిగ్రీల ఎండలో రైతులు చోద్యం చూస్తున్న అధికారులు తై బజార్ చిట్టి వస్తే చాలా ?

నిత్యం చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామల రైతులు కూరగాయలు అమ్ముకునేందుకు రైతు బజార్ మార్కెట్ వదిలి మున్సిపల్ ఆఫీస్ ఏరియాకు వస్తున్నారు, ఈ వేసవి లో ఇప్పుడే 40 శాతం డిగ్రీ ఉష్ణోగ్రత లో కూరగాయలు అమ్ముచున్నారు, తై బజార్ చిట్టి కాంట్రాక్టర్ యదావిధిగా చీటీలు రోజు వేల రూపాయలు దండుకుంటున్నారు. కూరగాయల రైతులకు మంచి నీటి సౌకర్యం లేదు, మహిళలకు సులభ్ కాంప్లెక్స్ కు మరుగుదొడ్డి , మూత్రశాలలకు తాళాలు వేసి దర్శనమిస్తున్నాయి, కూరగాయల రైతులు ఎండాకాలం లో ఎండకు ఎండి , వర్షాకాలంలో తడిసి, రోడ్‌ల పైనే కూరగాయలు అమ్ముచున్నారు.

### పాత మార్కెట్ ను పునరుద్ధరించండి.

హుజురాబాద్ నడి బొడ్డున గల పాత మార్కెట్‌ను పునరుద్ధరించాలని , అక్కడి ప్రజలు కోరుచున్నారు, అదే చోట కిరాణా , వర్తక , వాణిజ్యాలకు కేంద్రంగా ఉండేదని ఆ ప్రాంతం అంత నేడు కూరగాయల మార్కెట్ అక్కడ లేక కిరానా షాప్‌లు నడవడం కష్టంగా ఉందని వ్యాపారస్తులు వాపోతున్నారు, పాత మార్కెట్‌లో నిర్మించిన రైతు బజార్ జులాయిలకు గంజాయి కేంద్రంగా, తాగుబోతుల అడ్డాగా, నిర్మానుష్య ప్రదేశంగా మారిందని, కోట్లు పోసి కట్టిన మార్కెట్ అక్కడే నిర్వహించాలని కింది వాడ నుండి మొదలు 30 వార్డులలో సగం వార్డుల ప్రజలు కోరుచున్నారు, కొత్తగా ఏర్పడే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పడ్డాక మిగతా సగం వా అయిన ఇందిరానగర్, కొత్తపల్లి , గాంధీనగర్ , విద్యానగర్ , వరంగల్ రోడ్, కరీంనగర్ రోడ్ బోర్నపల్లి వంటి వార్డులకు ఉపయోగం ఉంటుందని ప్రజలు అభిప్రాయం పడుచున్నారు. రాజకీయ నాయకులు కాంట్రాక్టర్‌లుగా మారి హుజురాబాద్ కూరగాయల మార్కెట్ అస్తవ్యస్తం చేసారే తప్పా ప్రజలకు, రైతులకు ఈ విషయంలో ఎలాంటి మేలు చేయలేదని వాపోతున్నారు . ఇప్పటికైనా మున్సిపల్ శాఖ ప్రత్యేక అధికారి, మునిసిపల్ కమిషనర్ రైతు బజార్ పునరుద్ధరణ పై స్పందించాలని ప్రజలు కోరుచున్నారు.

## పనితోనే ఉద్యోగికి గుర్తింపు

**క్రమశిక్షణ చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి**



తిమ్మాపూర్ జనతా న్యూస్ : పనితీరుతోనే ప్రభుత్వ ఉద్యోగికి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి తెలిపారు ఎల్‌ఎండి కాలనీలోని ఈఎంసి కార్యాలయ మీటింగ్ హాల్లో టీజీవోల డైరీని సోమవారం ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా టీఎన్జీవో, టీజీఓ ఉద్యోగులతో కలిసి పని చేయడం సంతోశంగా ఉందని అన్నారు. ఉద్యోగులు చేసే పనిలో జిల్లా ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. కొంతమంది భయంతో, మరికొంత మంది ప్రేమతో పనిచేసి గత ఎన్నికలు సజావుగా సాగేలా చేశారని తెలిపారు. ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో కొంత ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కొందరి పైన చర్యలు తీసుకోకుంటే వారు మరింత ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. కొందరిపై ఏసీబీ దాడులు సైతం జరిగే అవకాశం ఉండేదని అన్నారు.

జీతాల కోసం కాకుండా అభిమానం కోసం పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే ప్రజల్లో చులకనాభావం ఉంటుందనీ, ఆ భావాన్ని తొలగించేలా ప్రతి ఉద్యోగి పనిచేయాలని కోరారు. అందరి మంచికోరే పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫోలు దేశాయి, తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టీజీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఖాళీ చరణ్, అరవింద్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రావు, వీణ, రోహిత్, జాయింట్ సెక్రటరీ బి.రాజేశ్వరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**తిమ్మాపూర్, జనతా న్యూస్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి బిల్లును తీసుకురావడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఎల్‌ఎండి కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సుదగొని లక్ష్మీనారాయణ గౌడ్ మోరేపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన సర్వే చేసి బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ తీర్మానం చేయడం చారిత్రాత్మకమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం 42 శాతం రిజర్వేషన్లకు సానుకూలంగా స్పందిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వుట్కూరు వెంకటరమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్, అల్వాల కోటి, శ్రీనాథ్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ ను కలిసిన రెండో విడత దళితబంధు లబ్ధిదారులు..



**జనతా న్యూస్, హుజురాబాద్ :** దళిత బంధు రెండవ విడత నిధులు రావడానికి కృషి చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు దళితబంధు లబ్ధిదారులు. సోమవారం నాడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులతో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేశామని గతంలో జరిగిన అవకతవకలకు ఎలాంటి అవకాశం లేకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామని, దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా, నేరుగా అమలు చేస్తున్నామని,దీనిపై ఇప్పటికే సంబధిత అధికారులకు సూచనలు చేశామని తెలిపారు.దీంట్లో భాగంగా డైరీఫార్మ్ యూనిట్ లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## డిజిటల్ లైబ్రరీ ఆధునికరణకు రూ.15 లక్షల నిధులు మంజూరు



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ బార అసోసియేషన్ డిజిటల్ లైబ్రరీ ఆధునికరణకు, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పి వి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ ఆధునికరంలో భాగంగా కంప్యూటర్లు తదితర కొనుగోలు నిమిత్తం ఎంపీ నిధులను నుండి బండి సంజయ్ 15 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ కి బార్ అసోసియేషన్ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, జాయింట్ సెక్రెటరీ భీమా సాహెబ్, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, లైబ్రరీ సెక్రటరీ కటకం రాజేందర్, మడిపెల్లి రవి, డి.రేణుక, సుంకే దేవకిషన్, మాతంగి రవీందర్, బెజ్జంకి శ్రీకాంత్, కొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఉద్యోగుల బతుకులు మారలే

**ఆ ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వము ఉచితాలు మానేయండని ప్రభుత్వానికి సూచన**
**మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాసరావు**



**తిమ్మాపూర్, జనతా న్యూస్ :** తెలంగాణ వచ్చినా ఉద్యోగుల బతుకులు మారలేదని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కరీంనగర్ జిల్లా శాఖ డైరీ ని సోమవారం ఎల్‌ఎండి కాలనీలోని ఈ.ఎన్.సి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే తెలంగాణను తీసుకొచ్చిన ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలను అమలు చేస్తున్న ఉద్యోగులకే ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఉద్యోగుల్లో కొంత అసంతృప్తి ఉన్న మాట వాస్తవం అన్నారు. చేసిన పనికి వేతనం అడుగుతున్నామని, పెండింగ్ బిల్లులపై స్పష్టమైన హామీని ఉప ముఖ్యమంత్రి నుంచి తీసుకున్నామని చెప్పారు. తాము ఎన్ని గంటలైనా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే తమ సమస్యలను మాత్రం ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణకు ఎప్పుడైనా సిద్ధంగా ఉద్యోగులు ఉండాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యల పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన సమస్యలు మంత్రి సీతక్క చొరవతో పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఆర్థికపరమైన బిల్లులు చాలా పెండింగ్లో ఉన్నాయనీ, ప్రభుత్వం కొంత గడువు అడిగిందని, మిగతా సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఉచితాల కోసం జీతాన్ని ఫనంగా పెట్టడం సరైంది కాదన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీవో కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాళీ చరణ్ అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి



**జనతా న్యూస్ హుజురాబాద్ ):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వర్గీకరణ పై ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అన్ని ఉద్యోగాల్లో వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలు 6 వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో పాల్గొన్న ఎంఎస్పి జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ మాదిగల సూర్యుడు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ళ పోరాటం, అమ-రుల త్యాగఫలం ఫలితంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని ఉద్యోగాల్లో వర్గీకరణను అమలు చేస్తానని అసెంబ్లీ లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను ఎలాగైతే అమలు చేస్తుందో అదే విధంగా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా వర్గీకరణ ఉద్యమం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దీక్షలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు సొల్లు బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తునికి సమ్మయ్య, ఎర్ర శ్రీధర్, మహమ్మద్ రఫీ , అందాసి నారాయణ, ఎర్ర రాజ్ కుమార్, బుడగ జంగాల నాయకుడు సిరిపాటి వేణు, మొలుగు శ్రీనివాస్, ఎంఈఫ్ నాయకులు వేల్పుల భాస్కర్, దేవునూరి రవీందర్, కుమ్మరి అనిల్, లంకదాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలు ఎండుతున్నాయి నీళ్లు ఇవ్వండి

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్.**



జనత న్యూస్ బెజ్జంకి : మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ సోమవారం మండలంలోని గుండారం గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎండిపోయిన రైతు పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టూ నీళు ఉన్న చుక్క నీరు కరువే! అనే విధంగా కాంగ్రెస్ పాలనలో రైతులు పంటలు ఎండి కన్నీరు కారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్ల లేక రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు ఎండిపోతుంటే , రైతు సమస్యలను గాలికి వదిలేసి మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ ఆఫీసులో రంగులేసుకుని డాన్సులు చేస్తున్నారని, కమిషన్ల మీద దృష్టి పెట్టిన ఎమ్మెల్యే మండలానికో షాడో ఎమ్మెల్యేను పెట్టుకుని కమీషన్లు దండుకుంటూ ధనార్జనే ప్రధానంగా వ్యవహరిస్తున్నాడని దుయ్యబట్టారు. ఎండిన పంటలకు ఎకరాకు ₹20,వేల నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు రైతులపై ఏ మాత్రం ప్రేమ ఉన్న వెంటనే సాగునీళ్లు విడుదల చేయించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, ఎలుక దేవయ్య, ఎలా శేఖర్ బాబు, దీటి రాజు, బిగ్గల్ల మోహన్, బోడ పట్ల తిరుపతి, కత్తి అంజయ్య, తాళ్లపల్లి భీమయ్య, రామలింగారెడ్డి, తాళ్లపెల్లి నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

